

జస్టిస్ సుజయ్‌పాల్‌కు స్వాతగం పలుకుతున్న డీజీ సౌమ్యమిశ్రా, అదికారులు

గాంధీజీ ఆశయాలు అనుసరించాలి

హైకోర్టు జస్టిస్ సుజయ్ పాల్

నాంపల్లి కోర్టులు, అక్టోబర్, 2 (నమస్తే తెలంగాణ): అన్ని దేశాల్లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలను ప్రతిష్టించి ఆయన ఆశయాలను అనుసరిస్తున్నారని, ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా పాటించాలని తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, జస్టిస్ సుజయ్‌పాల్ స్పష్టంచేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంచల్‌గూడ జైలు ఖైదీలనుద్దేశించి మాట్లాడుతూ హింసా మార్గాన్ని దూరం చేసుకొని సన్మార్గంలో జీవించాలని ఉద్బోధించారు. చెట్టు కొమ్మను నరకడం చాలా సులభమని, అదే కొమ్మను మళ్లీ అతికించడం కష్టమని ఖైదీలందరూ గమనించాలన్నారు. జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ ఖైదీల సంక్షేమం కోసం పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పిస్తున్నాని చెప్పారు. క్షణికావేశంలో చేసిన తప్పులను మరోసారి చేయకుండా మార్పుకోసం కృషిచేయాలని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ పంచక్షారీ సూచించారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఫసియొద్దీన్, డీ అనంతరఘు, తివిక్రంరెడ్డి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకుడిపై కాంగ్రెస్ కార్పొరేటర్ దాడి

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- మంత్రి హామీని లెక్కచేయకుండా భౌతికదాడులు

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 2 : వరంగల్ నగరంలోని గిర్మాజీపేట గోవిందరాజస్వామి ఆలయాన్ని అడ్డుపెట్టుకొని చేస్తున్న అక్రమాలకు అడ్డువస్తున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ అర్చకుడిపై బుధవారం దాడిచేశారు. బాధితుడు వరయోగుల మురళీకృష్ణ స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల ఆలయ నిత్యపూజలు నిర్వహించడం కోసం ప్రస్తుతం కొనసాగుతున్న నలుగురు అర్చకులతోపాటు అదనంగా మరో ఐదుగురిని ఏర్పాటు చేస్తూ పాలక మండలి నిర్ణయం తీసుకున్నది. నూతనంగా వచ్చిన అర్చకులు మాత్రమే నిత్యపూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పడంతో చాలా ఏండ్లుగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు ఈ విషయాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె నిత్యపూజా కార్యక్రమాలు గతంలో నిర్వహించిన అనువంశిక అర్చకులతోనే యథావిధిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆదేశించడంతో కొత్తగా వచ్చిన అర్చకులు సెప్టెంబర్ 27న గొడవకు దిగారు. దీంతో బాధితులు స్థానిక ఇంతేజార్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తనని కాదని నేరుగా మంత్రిని కలిసి ఫిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేక బుధవారం ఉదయం ఆలయంలోనికి ప్రవేశించిన కార్పొరేటర్ అర్చకుడు అనిల్‌కుమార్‌ను దుర్భాషలాడుతూ భౌతిక దాడి చేయడంతో పాటు, అర్చకుడి మెడలో ఉన్న మాలలను తెంచివేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఆలయ అనువంశిక అర్చకులు దాడిని తీవ్రంగా ఖండించారు. ఆలయ అభివృద్ధికి అర్చకులు చేసిన కృషిని మరిచి భౌతికదాడులకు దిగడాన్ని సహించేది లేదని అన్నారు. ఈ విషయమై మంత్రిని కలిసి న్యాయం కోరతామని చెప్పారు. కొందరు కార్పొరేటర్లు ఆలయ ఆవరణను సెటిల్మెంట్‌కు అడ్డాగా మార్చడం, ఆలయ అదాయానికి గండి కొట్టే ప్రయత్నాలు చేయడం, ఆలయ బ్రహ్మోత్సవాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడటాన్ని వ్యతిరేకించడం వల్లే అర్చకులపై రౌడీయిజం చేస్తున్నారని భక్తులు మండిపడ్డారు. ఆలయ భూముల సర్వే పేరుతో ఆక్రమణదారుల నుంచి భారీ వసూళ్లకు సైతం పాల్పడ్డారని, అధికారులు విచారణ జరిపితే అక్రమాలు వెలుగుచూస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ఫార్మా బాధితులకు అండగా హరీశ్‌రావు

- నేడు డప్పూరుకు రాక.. రైతులతో ముఖాముఖి
- భూసేకరణ ప్రాంతాలను పరిశీలించనున్న మాజీమంత్రి

సంగారెడ్డి, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో ఫార్మా సిటీ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అండగా నిలవనున్నారు. ఫార్మాసిటీకి భూములిచ్చేది లేదని రైతులు తెగేసి చెప్పినా ప్రభుత్వం నిరంకుశంగా భూసేకరణకు సిద్ధమవుతుండటంతో రైతులకు బాసటగా నిలిచి వారి ఆందోళనలో పాల్గొనేందుకు హరీశ్‌రావు గురువారం న్యాల్‌కల్ మండలం డప్పూరుకు రానున్నారు. డప్పూరులో భూములు కోల్పోతున్న మూడు గ్రామాల రైతులతో సమావేశమై ముఖాముఖిగా మాట్లాడనున్నారు. సమస్యలు తెలుసుకోవటంతోపాటు ఫార్మా సిటీ కోసం సేకరిస్తున్న భూములను పరిశీలించనున్నారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ వెళ్లనున్నారు. న్యాల్‌కల్ మండలంలోని పచ్చని పల్లెలను కాలుష్య కాసారాలుగా మార్చేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూనుకున్నది. న్యాల్‌కల్ మండలంలోని డప్పూరు, వడ్డీ, మాల్గి గ్రామాల పరిధిలో ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం మూడు గ్రామాల పరిధిలో పేద రైతులు, దళితుల నుంచి 1983 ఎకరాల భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నది. భూసేకరణ కోసం ఆగస్టు 21, 23 తేదీల్లో ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫార్మాసిటీ కోసం 1983 ఎకరాల భూమి సేకరించనుండగా ఇందులో 1070 ఎకరాల పట్టాభూమి, 912 ఎకరాల అసైన్డ్‌భూమి ఉంది. 1070 ఎకరాల పట్టా భూములు కోల్పోతున్న రైతులు, 912 ఎకరాల అసైన్డ్ భూములు కోల్పోతున్న దళిత పేద రైతులు ఫార్మాసిటీకి భూములు ఇవ్వబోమని తెగేసి చెప్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. ముఖ్యంగా ఫార్మా కంపెనీల నుంచి వెలువడే కాలుష్య కారకాలు మంజీరా నదిలో చేరి నది అంతా కాలుష్యం అయ్యే ప్రమాదం ఉందని న్యాల్‌కల్ రైతుల తోపాటు జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

- గొర్రెపోతు @ 58 వేలు

ఈ చిత్రంలో కన్పిస్తున్న ఈ కొండ గొర్రెను రికార్డు ధరకు కొనుగోలు చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని బురుడు వాడి ధూల్‌పేటకు చెందిన కమలాపూర్ ప్రభాకర్ రూ.58 వేలు వెచ్చించి కర్ణాటక రాష్ట్రంలోని అమీన్‌ఘడ్‌లో కొనుగోలు చేశారు. దసరా వేడుకల కోసం ఈ పొట్టేలును తీసుకొచ్చారు. – నారాయణపేట

తాగుడు మానేస్తేనే పదవులు

ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

దండేపల్లి, అక్టోబర్ 2: మద్యం తాగుడు మానేసిన వారికే నామినేటెడ్, స్థానిక సంస్థల పదవులు వస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఆసక్తికర ప్రకటన చేశారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని సుమారు 500 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మద్యం తాగబోమని ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మద్యం మానేసి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ప్రమాణం చేసిన వారెవరైనా మద్యం తాగితే తనకు ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు. ఇక నుంచి గ్రామాల్లో 9 గంటలకు షాపులు మూసేయాలని, రోడ్లపై ఎవరైనా కనిపిస్తే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయికి బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

- పులిచింతల డ్యామ్‌పై మొసలి

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టు డ్యామ్‌పై బుధవారం తెల్లవారుజామున మొసలి కనిపించింది. దాంతో పర్యాటకులు, జెన్‌కో అధికారులు భయాందోళనకు గురయ్యారు. కొద్దిసేపటికి మొసలి నీటిలోకి దూకింది. – చింతలపాలెం

- తాగునీటి కోసం మహిళల ఆందోళన

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మహిళలు తాగునీటి కోసం ఆందోళన చేపట్టారు. వారం రోజులుగా తాగునీటి సరఫరా కావడం లేదంటూ బుధవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో బైఠాయించారు. – వర్ధన్నపేట

ఎక్కడి సమస్యలు అక్కడే!

- అంగన్‌వాడీలను పట్టించుకోని సర్కార్
- మంత్రి సీతక్కను కలిసినా ఫలితం శూన్యం
- ఆవేదనలో టీచర్లు, హెల్పర్లు

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు రోజుకో పూట నాణ్యమైన భోజనం అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. పరిష్కారంపై సర్కార్ దృష్టిపెట్టకపోవడంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని టీచర్లు, హెల్పర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చినప్పటి నుంచి తమ సమస్యల్లో ఒక్కటీ తీర్చలేదని చెప్తున్నారు. డిమాండ్లు, సమస్యల పరిష్కారం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు మంగళవారం కలిసి వినతి పత్రం ఇచ్చారు. కానీ వారి విజ్ఞప్తులపై మంత్రి ఎటూ తేల్చలేదని సభ్యులు వాపోతున్నట్టు సంఘం రాష్ట్ర నాయకురాళ్లు నల్ల భారతి, మాచర్ల వేదవతి తెలిపారు.

డిమాండ్లు ఇవీ..

- బతుకమ్మ పండగను అంగన్‌వాడీ టీచర్లు సరిగా జరుపుకొనే పరిస్థితి లేదు
- గత ప్రభుత్వం ముఖ్యమైన రోజుల్లో టేక్ హోం రేషన్ (టీహెచ్‌ఆర్) విధానం అమలుచేసేది. కాంగ్రెస్ సర్కారు టీహెచ్‌ఆర్‌ను దాదాపుగా తగ్గించింది. సెలవు రోజుల్లోనూ భోజనం అందించేందుకు టీచర్లు, ఆయాలు విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయంలో సర్కారు స్పందించి సెలవులు ప్రకటించాలి.
- జూలైలో రిటైర్డ్ అయిన టీచర్లు, హెల్పర్లకు ఇప్పటి వరకు బెనిఫిట్స్ అందించాలి.
- రిటైర్డ్ అయిన వారికి కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ ప్రకారం టీచర్‌కు రూ.2 లక్షలు, హెల్పర్‌కు రూ.లక్ష వరకు బెనిఫిట్స్ ఇస్తూ పెన్షన్ వర్తించేలా జీవో విడుదల చేయాలి.
- ఇంటి అద్దెలు, కూరగాయలు, గ్యాస్ బిల్లులకు చాలా ఇబ్బంది పడాల్సి వస్తున్నది. పరిస్థితులు ఉన్నాయి. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. కేంద్రాలకు నాణ్యమైన వస్తువులు సరఫరా చేయాలి.

వాణిజ్య

సింగిల్ చార్జింగ్‌తో 581 కిలోమీటర్లు

స్కోడా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ

హైదరాబాద్, అక్టోబర్ 2: దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రముఖ కార్ల తయారీ సంస్థ స్కోడా..సరికొత్త ఈవీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో ఎల్రోక్ మాడల్‌ను ప్రవేశపెట్టింది. 82 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 581 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. కేవలం 6.6 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. దీంతోపాటు మరో మాడల్ ఎల్రోక్ 50ని కూడా పరిచయం చేసింది. 52 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 375 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ రెండు మాడళ్లు రియర్ డ్రమ్ బ్రేక్స్ ఉన్నాయి. ఐదుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ కారులో 13 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, పూర్తి స్థాయిలో డిజిటల్ స్క్రీన్, 470 లీటర్ల బూట్ స్పేస్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

గిలీడ్‌తో రెడ్డీస్, హెటిరో జట్టు



న్యూఢిల్లీ, అక్టోబర్ 2: గిలీడ్ సైన్సెస్ ఐర్లాండ్ యూనీతో హైదరాబాదీ ఔషధ రంగ సంస్థలు డాక్టర్ రెడ్డీస్, హెటిరో జట్టు కట్టాయి. హెచ్‌ఐవీ చికిత్సలో వినియోగించే లెనకాపవీర్ డ్రగ్ తయారీ, మార్కెటింగ్ కోసం ఇరు కంపెనీలు గిలీడ్‌తో నాన్-ఎక్స్‌క్లూజివ్, రాయల్టీ-ఫ్రీ వాలంటరీ లైసెన్సింగ్ ఒప్పందాలను చేసుకున్నాయి. భారత్‌తోపాటు మరో 120 దేశాల్లో ఈ భాగస్వామ్యాలు కొనసాగుతాయి. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనల్లో రెడ్డీస్, హెటిరో కంపెనీలు తెలియజేశాయి. లెనకాపవిర్‌కు అమెరికా ఔషధ నియంత్రణ మండలి ఆమోదం ఉన్నది. అయినప్పటికీ ఎయిడ్స్‌ను నిరోధించడంలో లెనకాపవిర్ పనితీరును ఇంకా ప్రపంచ దేశాలు గుర్తించాల్సి ఉన్నది.



మదుపరిపై కాసుల వర్షం

న్యూఢిల్లీ, అక్టోబర్ 2: ఆల్‌టైమ్ హై రికార్డుల్లో పరుగులు పెడుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు.. అదే స్థాయిలో మదుపరులకు లాభాలను తెచ్చిపెడుతున్నాయి. ఈ ఏడాది ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లపై కాసుల వర్షం కురిసింది మరి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఈ ఏడాది మొదలు ఇప్పటి దాకా రూ.110.57 లక్షల కోట్లు ఎగిసింది. గడిచిన 9 నెలల్లో నిరంతర మార్కెట్ ర్యాలీ.. మదుపరుల సంపదను రూ.110,57,617.40 కోట్లు పెంచి రూ.4,74,86,463.65 కోట్ల (5.67 ట్రిలియన్ డాలర్లు)కు చేర్చింది. గత నెల 27న మునుపెన్నడూ లేనివిధంగా రూ.477.93 లక్షల కోట్లను తాకడం గమనార్హం.

మూడు సూచీల్లోనూ..

బీఎస్‌ఈలో పెద్ద, మధ్య, చిన్న శ్రేణి సూచీలుగా చెప్పుకొనే సెన్సెక్స్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు ఈ ఏడాది దుమ్మురేపాయి. సెన్సెక్స్ 12,026.03 పాయింట్లు లేదా 16.64 శాతం ఎగబాకింది. ఈ ఏడాది ఆరంభంలో 72,271.94 వద్దే ఉండగా, ఇప్పుడు 84,266.29 వద్ద ఉన్నది. ఇక సెప్టెంబర్ 27నైతే ఆల్‌టైమ్ హై 85,978.25 వద్ద స్థిరపడింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ సైతం 12,645.24 పాయింట్లు లేదా 34.32 శాతం పుంజుకున్నది. స్మాల్‌క్యాప్ 14,777.09 పాయింట్లు లేదా 34.62 శాతం పెరిగింది. దీంతో ఓవరాల్‌గా బ్లూచిప్, మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లలో పెట్టుబడులు పెట్టిన సగటు మదుపరికి ఈ ఏడాది లాభాలు దక్కాయనే చెప్పవచ్చు.

ఫిబ్రవరి 1 నుంచి..

వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 మొదలు క్వాలిఫైడ్ స్టాక్ బ్రోకర్లు సైతం ఏఎస్‌బీఏ సౌకర్యం మాదిరే తమ క్లయింట్లకు యూపీఐ ఆధారిత బ్లాక్ మెకానిజంను వినియోగించి సెకండరీ

బీఎస్‌ఈలో టాప్-5 కంపెనీలు

మార్కెట్ విలువ (రూ.కోట్లలో)

రిలయన్స్ ఇండస్ట్రీస్	19,82,265.88
టీసీఎస్	15,50,820.85
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	13,16,818.45
భారతీ ఎయిర్‌టెల్	9,67,295.41
ఐసీఐసీఐ బ్యాంక్	8,98,320.22

స్టాక్స్‌లో పెట్టుబడులకు పెద్ద ఎత్తున లాభాలు

ఈ ఏడాది రూ.110.57 లక్షల కోట్లు ఎగిసిన సంపద

ఆకట్టుకున్న సెన్సెక్స్, మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లు

మార్కెట్‌లో ట్రేడింగ్ సదుపాయాన్ని కల్పించాల్సి ఉంటుంది. లేదా 3 ఇన్ 1 ట్రేడింగ్ ఖాతా (సేవింగ్స్, డీమ్యాట్, ట్రేడింగ్ అకౌంట్లు ఒకే అకౌంట్‌లో కలిసి ఉన్న) సదుపాయాన్నైనా ఇవ్వాల్సి ఉంటుంది. మదుపరుల సాధికారతే లక్ష్యంగా సెబీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. ఇదిలావుంటే మున్సిపల్ బాండ్ల సబ్‌స్క్రైబర్స్ కోసం పన్ను ప్రోత్సాహకాలను తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సెబీ కోరింది. అప్పుడే డిమాండ్ బాగుంటుందని అభిప్రాయపడింది. మౌలికాభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం ఈ బాండ్లను సర్కారు విక్రయిస్తున్న విషయం తెలిసిందే. మౌలిక రంగ ప్రాజెక్టుల కోసం బాండ్ల ద్వారా 1997 నుంచి మున్సిపాలిటీలు రూ.2,700 కోట్లను సమీకరించాయి.

> ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఇంతలా మదుపరులకు లాభాలను పంచిపెట్టడానికి కారణం మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలోకి భారీ ఎత్తున వచ్చిన పెట్టుబడులే. విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్‌ఐఐ) నుంచి అమ్మకాల ఒత్తిడి కొనసాగుతున్నా.. ఈక్విటీ మార్కెట్లు రికార్డు హైలను చేరుతూపోయాయి. దేశీయ మదుపరులు కొనుగోళ్లకు పెద్ద పీట వేయడం ఇందుకు కలిసొచ్చింది. అలాగే మిడ్, స్మాల్‌క్యాప్ సూచీల్లో పెట్టుబడులు రిటైల్ ఇన్వెస్టర్లకు లాభించాయి. మొత్తంగా చూసినట్టైతే ఈ 2024 సంవత్సరం భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎప్పుడూలేని ఉత్సాహాన్ని నింపింది.
>
> **-సంతోష్ మీనా, స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రిసెర్చ్ హెడ్**

> గడిచిన కొద్దివారాలుగా భారతీయ స్టాక్ మార్కెట్లలో జరుగుతున్న ర్యాలీ.. అమెరికా ఫెడ్ రిజర్వ్ తగ్గించిన వడ్డీరేట్లు, రాబోయే ద్రవ్యసమీక్షల్లోనైనా ఆర్బీఐ వడ్డీరేట్లకు కోత పెడుతుందన్న ఆశలతోనేనని చెప్పవచ్చు. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలున్నా అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో నడుస్తుండటం కూడా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్‌మెంట్ సెంటిమెంట్‌ను పెంచింది. గత నెల కేవలం వారం రోజుల్లోనే సెన్సెక్స్ 2వేల పాయింట్లు పెరగడం మార్కెట్‌లో కొనుగోళ్ల ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తున్నది.
>
> **-ప్రశాంత్ తాప్సే, మెహెతా ఈక్విటీస్ లిమిటెడ్ సీనియర్ వీపీ**

భగ్గుమన్న క్రూడాయిల్ ధరలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 2: క్రూడాయిల్ ధరలు భగ్గుమంటున్నాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేయడంతో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పుంజుకున్నది. బ్యారెల్ క్రూడాయిల్ ధర బుధవారం ఒక దశలో ఏకంగా 5 శాతం వరకు పెరిగి 75 డాలర్ల పైకి చేరుకున్నది. చివరకు 73.90 డాలర్ల స్థాయిలో కదలాడుతున్నది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో ఇరాన్ నుంచి క్రూడాయిల్ ఎగుమతులు భారీగా పడిపోయాయని ఆర్‌బీసీ క్యాపిటల్ వర్గాలు వెల్లడించాయి.

ఆహార ద్రవ్యోల్బణాన్ని తీసిపారేయద్దు: రాజన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 2: వడ్డీరేట్ల నిర్ణయంలో ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవద్దంటూ వస్తున్న సూచనల నేపథ్యంలో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ దీనిపై స్పందించారు. ప్రధాన ద్రవ్యోల్బణం నుంచి ఆహార ధరల సూచీని విడదీయడానికి తాను వ్యతిరేకమన్నారు. ద్రవ్యోల్బణం గణాంకాల ఆధారంగానే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ సవరిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆహార ద్రవ్యోల్బణాన్ని చూడవద్దని, దాన్నిబట్టి వడ్డీరేట్లను నిర్ణయించవద్దన్న సూచనలు వస్తున్నాయి. కానీ ఇది సరికాదన్న అభిప్రాయాన్ని రాజన్ తాజాగా పీటీఐతో వెలిబుచ్చారు.

ఈ ఏడాది కొత్తగా 600 శాఖలు

ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 2: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) విస్తరణ బాట పట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కొత్తగా 600 శాఖలను ప్రారంభించాలనుకుంటున్నట్లు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, రెసిడెన్షియల్ టౌన్‌షిప్పుల్లో కొత్తగా వీటిని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 137 శాఖలను ప్రారంభించగా, వీటిలో 59 శాఖలు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పింది. ప్రస్తుతం బ్యాంక్ దేశవ్యాప్తంగా 22,542 శాఖలు, 65వేల ఏటీఎంలు, 85 వేల బిజినెస్ కరస్పాండెంట్లను కలిగివున్నది. బ్యాంక్‌కు 50 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారని, ప్రతి భారతీయుడి కుటుంబానికి బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. బ్యాంక్‌తో అనుబంధంతో ఉన్నవారందరి దృష్టిలో ఉత్తమ బ్యాంక్‌గాను, అత్యంత విలువైన బ్యాంక్‌గా తీర్చిదిద్దడమే తమ తదుపరి లక్ష్యమని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో శెట్టి వెల్లడించారు.

డిపాజిట్ల కోసం..

డిపాజిట్లను ఆకట్టుకోవడానికి బ్యాంక్ త్వరలో వినూత్న పథకాలను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రికరింగ్ డిపాజిట్, సిప్ కాంబోలో వినూత్న ఉత్పత్తులను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. సహజంగా ఎవరూ రిస్క్ ఆస్తుల్లో లేదా స్పెక్యూలేటివ్ ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టాలనుకోరు, వీరికి బ్యాంకింగ్ పథకాలు సరైనవని, వీరికోసం నూతన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. వీటితోపాటు డిపాజిట్లను మొబలైజేషన్ చేయడానికి ఇప్పటికే బ్యాంక్ పలు కీలక చర్యలు తీసుకుంటున్న విషయాన్ని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఎన్నో శాఖలు ఉన్నాయని, వీటిలో డిపాజిట్లకు సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకోవచ్చునని ఆయన సూచించారు.



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌కు చెందిన మాతృ సంస్థ మలబార్ గ్రూపు..2024 సంవత్సరానికిగాను బాలికల కోసం మలబార్ జాతీయ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 21 వేల మంది బాలికల విద్యకు తోడ్పాటునందించడానికి రూపొందించిన ఈ కార్యక్రమాన్ని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మలబార్ గ్రూపు చైర్మన్ ఎంపీ అహ్మద్, మలబార్ గ్రూపు ఎండీ (ఇండియా ఆపరేషన్స్) అషెర్ ఓ, వైస్ చైర్మన్ అబ్దుల్ సలామ్ కేపీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఏకే హాజరయ్యారు.

హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ బెదుర్స్

1.26 మిలియన్ల చదరపు అడుగులకు పడిపోయిన లీజింగ్

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో ముందంజలో ఉండే హైదరాబాద్ మహానగర స్థానం ఇప్పుడు అంతకంతకు దిగజారిపోతోంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ మార్కెట్ అధ్యయన సంస